అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు రామ్‌కుమార్‌గోపాల్

ప్రచార ఖర్చులను పరిశీలించాలి

పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్‌కుమార్‌గోపాల్

ములుగు రూరల్, ఏప్రిల్ 18 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చులను ములుగు నియోజకవర్గ పరిధిలోని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్‌కుమార్‌గోపాల్ అన్నారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆయనను కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఐటీడీఏ పీవోలు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. పూల మొక్కలతో పాటు మేడారం సమ్మక్క-సారలమ్మ మెమెంటోను అందించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ఖర్చు లెక్కింపునకు ఏర్పాటు చేసిన కమిటీలు, బృందాలు, ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలపై సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, శ్రీజ, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీపీఆర్వో రఫీక్ పాల్గొన్నారు.

గణపురం : నర్సరీలోని మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీవో నరేశ్

వంద శాతం మొక్కలు బతకాలి

■ భూపాలపల్లి డీఆర్డీవో నరేశ్

గణపురం, ఏప్రిల్ 18 : నర్సరీల్లో వంద శాతం మొక్కలు బతికేలా చూడాలని భూపాలపల్లి డీఆర్డీవో నరేశ్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం, సాయంత్రం వేళల్లో మొక్కలకు నీళ్లు పట్టాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనులకు కూలీలు ఎక్కువ మంది వచ్చేలా చూడాలన్నారు. ఆయన వెంట ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు శ్రావణి, రాకేశ్, నవీన్, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సయ్య, రామకృష్ణ, శారద తదితరులున్నారు.

మొక్కలను సంరక్షించాలి

మహదేవపూర్ : మండలంలోని నర్సరీ ల్లో పెంచుతున్న మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని పెద్దంపేటలోని నర్సరీని పరిశీలించారు. అలాగే ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట ఉపాధి హామీ ఏపీవో, జీపీ సిబ్బంది తదితరులున్నారు.

తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘం ఏర్పాటు

వెంకటాపురం (నూగూరు), ఏప్రిల్ 18 : మండలంలోని ఎదిర గుట్టల సమీపంలోని సమ్మక్క సారలమ్మ గుడి ప్రాంగణంలో గురువారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసీ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పూనెం రామచంద్రరావు మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఆదివాసీల హక్కుల రక్షణకే సంఘం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో రాజు, నవీన్, చరణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MUTHOJU VENKATAGIRI** (New Name), previously called **MUTHOJI VENKATAGIRI** (Old Name), and residing at H.No. 2-11-400, Vidyaranyapuri, Hanamkonda, Hanumakonda Dist.- 506009, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME

★I, **FARHANA, W/o. MOHAMMED IMRAN,** R/o. H.No. 11-23-1253, L.B. Nagar, Warangal, Telangan State-506002, India. have Change my Name to **SAYYAD SONI** and solemnly declare.
NTW-00

లోన్స్

★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గాయపడిన వ్యక్తి మృతి

ములుగురూరల్, ఏప్రిల్ 18 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని అబ్బాపురం గ్రామపంచాయతీ పరిధి బాణాలపల్లి గ్రామానికి చెందిన జక్కుల తిరుపతి (36) భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం సుల్తాన్‌పూర్ వద్ద నెల రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తిరుపతిని వరంగల్ ఎంజీఎం, అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించినట్లు వివరించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ములుగు ప్రభుత్వ దవాఖానలో ఆయన మృతదేహానికి పోర్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

గొర్రెలు రాకపాయె.. డబ్బులు ఇయ్యకపాయె..

ఆరు నెలలుగా గొల్లకురుమల ఎదురుచూపులు

- జయశంకర్ జిల్లాలో 394 మంది బాధితులు
- ప్రభుత్వం వద్దే రూ.1.72 కోట్లు
- 7,118 మందికి చేయూతనిచ్చిన కేసీఆర్ ప్రభుత్వం

జయశంకర్ భూపాలపల్లి, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ) : కేసీఆర్ ప్రభుత్వం కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పలు పథకాలను విజయవంతంగా అమలు చేసింది. ఇందులో భాగంగా గొల్ల కురుమలకు సబ్సిడీపై గొర్రెలు పంపిణీ చేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేసింది. జిల్లాలో మొత్తం 7,118 మందికి గొర్రెలను అందించింది. మరో 394 మంది గొర్రెల యూనిట్ల కోసం డీడీలు తీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గొర్రెల పంపిణీని నిలిపివేసింది. అటు గొర్రెల యూనిట్లు రాక ఇటు చెల్లించిన డబ్బులు తిరిగి రాక గొల్ల కురుమలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. మొదటి విడతలో రూ.1.25 లక్షలు యూనిట్ వ్యయం కాగా లబ్ధిదారుడు రూ.31,250 చెల్లిస్తే మిగతా డబ్బులు ప్రభుత్వం సబ్సిడీ కింద అందించి యూనిట్‌ను అందించేది. మొదటి విడుతలో 6,891 యూనిట్ల లక్ష్యానికి 6,722 యూనిట్లను అందించారు. కాగా, రెండో విడుత రూ.1.75 లక్షలకు యూనిట్ విలువ పెంచగా ఇందులో లబ్ధిదారుడు రూ.43,750 చెల్లిస్తే ప్రభుత్వం మిగతా డబ్బులు సబ్సిడీ ఇవ్వనుంది. రెండో విడుత 5,784 యూనిట్ల లక్ష్యంతో గత ప్రభుత్వం ముందుకెళ్లగా ప్రారంభంలో 790 మంది డీడీలు తీశారు. వీరిలో 396 మందికి యూనిట్లను అందజేశారు.

మొదటి విడతలో 6,722 యూనిట్లు..

భూపాలపలి జిల్లాలో 154 సొసైటీలున్నా యి. 12,333 యూనిట్ల లక్ష్యానికి 6,722 యూనిట్లను మొదటి విడుత కేసీఆర్ ప్రభు త్వం పంపిణీ చేసి అండగా నిలిచింది. భూపాలపల్లి మండలంలో 1902 యూనిట్ల లక్ష్యానికి 757 యూనిట్లు పంపిణీ చేశారు. అలాగే చిట్యాలలో 1,464 యూనిట్లకు 828, గణపురంలో 1,357కు 736, కాటారంలో 750కు 446, మహదేవపూర్‌లో 456కు 344, మహాముత్తారంలో 587కు 329, మల్హార్‌లో 1,068కి 521, మొగుళ్లపల్లిలో 1,402కు 889, పలిమెలలో 36కు 17, రేగొండలో 2,171కి 1,254, టేకుమట్లలో1,140కు 601 యూనిట్లు పంపిణీ చేశారు. అలాగే భూపాలపల్లిలో 21, చిట్యాలలో 20, గణపురంలో 14, కాటారంలో 13, మహదేవపూర్‌లో 10, మహాముత్తారంలో 9, మల్హార్‌లో 9, మొగుళ్లపల్లిలో 21, పలిమెలలో 1, రేగొండలో 22, టేకుమట్లలో 14 సొసైటీలున్నాయి.

ప్రభుత్వం దగ్గర రూ.1,72,37,500

మొదటి విడుతగా గొల్ల కురుమలకు కేసీఆర్ ప్రభుత్వం 6,722 మందికి, రెండో విడుత 396 మందికి గొర్రెలను పంపిణీ చేసింది. గత సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 790 మంది రూ.43,750 చొప్పున బ్యాంకుల్లో చెల్లించి డీడీలు తీసి పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో అప్పగించారు. కాగా, ఇందులో 396 మందికి గొర్రెలను పంపిణీ చేశారు. మిగిలిన యూనిట్లను సైతం పంపిణీ చేసే క్రమంలో ఎన్నికల కోడ్ రావడంతో బ్రేక్ పడింది. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని పూర్తిగా నిలిపివేసింది. లబ్ధిదారులు చెల్లించిన డబ్బులు మాత్రం ఇంతవరకు తిరిగి ఇవ్వడం లేదు. 394 మందికి చెందిన రూ.1,72,37500 ప్రభుత్వం వద్దే ఉన్నాయి. దీంతో బాధితులు పశుసంవర్ధకశాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సమాచారం లేదని, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు వేచి ఉండాలని అధికారులు తెలుపుతున్నారు.

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

■ భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే గండ్ర

గణపురం, ఏప్రిల్ 18 : క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని సీతారాంపురంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భూపాలపల్లి, ములుగు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, అప్పుడే వారు రాణించగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ చోటేమియా, ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్‌యాదవ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణస్వామి, మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేశ్, కొలిపాక నర్సింగరావు, మండల సీనియర్ నాయకులు మార్నేని ఉపేందర్‌రావు, మారపెల్లి బుజ్జన్న, గూడ దేవేందర్‌రెడ్డి, మామిడి పూలేందర్ తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం : గొత్తికోయగూడెంలోని పిల్లలకు బిస్కెట్లను అందజేస్తున్న ములుగు ఎస్పీ శబరీశ్

మావోయిస్టులకు సహకరించొద్దు

ములుగు ఎస్పీ శబరీశ్

కన్నాయిగూడెం, ఏప్రిల్ 18 : మావోయిస్టులకు ఎవరూ సహకరించొద్దని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఐలాపూర్ గొత్తికోయగుంపును సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు, సంఘ విద్రోహులకు ఆశ్రయం కల్పించొద్దని ప్రజలకు సూచించారు. స్వార్థప్రయోజనాల కోసం మావోయిస్టులు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ అమాయక ప్రజలను రెచ్చగొడుతూ వారి ప్రాణాలను బలిగొంటున్నారన్నారు. అనంతరం గొత్తికోయ పిల్లలకు బిస్కెట్లు అందించారు. గుంపు పెద్దల నుంచి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపడుతామన్నారు. ఆయన వెంట ఏటూరునాగారం ఏఎస్పీ, ములుగు డీఎస్పీ, ఎస్సై సురేశ్ ఉన్నారు.

ఎండలతో అప్రమత్తంగా ఉండాలి

ములుగురూరల్ : ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ శబరీష్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్పీ ప్రారంభించారు. ప్రయాణికులు, పాదచారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, సీఐ మేకల రంజిత్‌కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్, రామకృష్ణ, లక్ష్మారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

అగ్నిమాపక సేవలను వినియోగించుకోవాలి

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, సిబ్బంది

ములుగు రూరల్, ఏప్రిల్ 18 : ప్రజలు అగ్నిమాపక సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని ఫైర్ ఆఫీసర్ ఎండీ అబ్దుల్ రహీమ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ(హెచ్‌పీ గ్యాస్)లో వంటగ్యాస్ ద్వారా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు 8712699210, 8712699211 లేదా 101కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైర్, గ్యాస్ సిబ్బంది మహేశ్వర్, రమేశ్, సురేందర్, ధన్‌సింగ్, చంద్రప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18: భూపాలపల్లి పట్టణంలోని జాతీయ రహదారిపై ఆటో, సుమో ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. గురువారం లారీ అసోసియేషన్ వద్ద చెల్పూర్ వైపు వెళ్తున్న ఆటోను సుమో వెనుక నుంచి ఢీకొట్టగా రోడ్డు పక్కనే ఉన్న లారీని ఆటో ఢీకొని ఆగిపోయింది.ఆటోలో ప్రయాణిస్తున్న పరశురాం, స్వరూపకు గాయాలు కాగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

మల్హార్‌లో మరొకరికి

మల్హార్ : మండలంలోని కొయ్యూర్ సమీపంలో గురువారం ఉదయం లారీ, కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. కాటారం నుంచి మంథని వెళ్తున్న కారును ఎదురుగా వచ్చిన లారీ ఢీకొనడంతో కారు డ్రైవర్ రాజుకు తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు.

'సి-విజిల్'పై అవగాహన ఉండాలి

■ ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి
■ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18 : సీ-విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై ఆయన విలేకరులతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ, 26న పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువుంటుందన్నారు. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని, మద్యం, యువతకు క్రీడా సామగ్రి, బహుమతులు, ఇతర వస్తువులు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఫామ్-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని, ఏ రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థులు, రాజకీయ నాయకులైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 1950 కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వొచ్చన్నారు. రాత్రి 10 నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు, ప్రచారం నిర్వహించడానికి అనుమతి లేదన్నారు. ఫామ్-12 డి ద్వారా 85 సంవత్సరాలు దాటిన వృద్ధులు, నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఈ సారి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమౌళి

మాదిగల ద్రోహి రేవంత్‌రెడ్డి

కాంగ్రెసోళ్లను గ్రామాల్లో తిరగనివ్వం

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకుడు చంద్రమౌళి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18 : మాదిగల ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి అని, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా నయవంచనకు గురిచేశాడని భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకుడు అంబాల చంద్రమౌళి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను సీఎం రేవంత్‌రెడ్డి అణచివేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏ పదవిలో చూసినా రెడ్లే అధికంగా కనబడుతున్నారని, మాదిగలు తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ భూగర్భంలో కలిసిపోతుందన్నారు. హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయకుండా అవమానపరచారని, ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు క్షమాపణ చెప్పి, వరంగల్ ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంఎస్పీ నాయకులు నోముల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేశ్, తిరుపతి, చంటి, శ్రీకాంత్, రాజు, కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ వైర్లు అమర్చిన కేసులో నిందితుల అరెస్టు

వాజేడు, ఏప్రిల్ 18 : కరెంట్ తీగలు అమర్చి యువకుడి మృతికి కారకులైన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు వెంకటాపురం సీఐ బండారు కుమార్, వాజేడు ఎస్సై చావళ్ల వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. మండలంలోని చింతూరుకు చెందిన రైతు కన్నెబోయిన సమ్మయ్య గత నెల 27న రాత్రి మక్కజొన్న చేనుకు పందులు వస్తున్నాయని, వాటిని చంపేందుకు చేను చుట్టూ కరెంట్ తీగలు అమర్చాడు. అదే రోజు రాత్రి నీళ్ల కోసం అటుగా వెళ్లిన ఇట్టం అభినయ్ ప్రమాదవశాత్తు తీగలు తగిలి విద్యుత్ షాక్‌కు గురై తీవ్ర గాయాలయ్యాయి. యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. యువకుడి మృతికి కారకులైన సమ్మయ్యతోపాటు వైర్లు అమర్చడంలో సహకరించిన పూజారి సురేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ చెప్పారు. ఎవరైనా పంట పొలాల్లో అడవి జంతువుల వేటకోసం కరెంటు తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు రవికుమార్

మోడికుంట ప్రాజెక్టుపై పాలకుల నిర్లక్ష్యం

వాజేడు, ఏప్రిల్ 18 : మోడికుంట ప్రాజెక్టును నిర్మించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. మండలంలోని పూసూరు రిసార్ట్స్‌లో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కృష్ణాపురం అటవీప్రాంతంలో 2006లో మోడికుంట ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన పాలకులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రైతులకు ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. సమావేశంలో నాయకులు సూడి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, కొప్పుల రఘుపతిరావు, గ్యానం వాసు, వంక రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పిస్తున్న రాంబాబు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

గోవిందరావుపేట, ఏప్రిల్ 18 : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని మచ్చాపూర్ గ్రామ పరిసరాల్లో పని చేస్తున్న ఉపాధి కూలీలకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు చేస్తున్నట్లు తెలిస్తే 1098 లేదా 112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ గిరి, కూలీలు పాల్గొన్నారు.

కేటీఆర్‌తో భూపాలపల్లి టీబీజీకేఎస్ నాయకులు

కేటీఆర్‌ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 18: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం టీబీజీకేఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. యూనియన్ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేయాలని, ప్రతి సింగరేణి కార్మికుడికి 250 గజాల ఇంటి స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.20 లక్షల వడ్డీలేని రుణం, ఐటీ రద్దు, లాభాల్లో 30 శాతం వాటా వచ్చే వరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగించాలన్నారు. టీబీజీకే నాయకులు బడితల సమ్మయ్య, రత్నం అవినాష్, ఎరుకొండ సంపత్, నరేశ్ ఉన్నారు.

శ్రీరామునికి పట్టాభిషేకం చేస్తున్న ఆలయ అర్చకులు

కనుల పండువగా శ్రీరామ పట్టాభిషేకం

మహదేవపూర్, ఏప్రిల్ 18 : మండల కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి ఆలయ ఆవరణలో గురువారం శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీరామ పట్టాభిషేక ఘట్టం వైభవంగా జరిపారు. భక్తి శ్రద్ధలతో హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం 41 సార్లు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో దేవరాం, అంకిరెడ్డి, బాలయ్య, భక్తులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలి

చిట్యాల, ఏప్రిల్ 18 : మత్తు పదార్థాల నిర్మూలనకు సహకరించాలని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో మత్తు పదార్థాలు, కల్తీ కల్లు, గంజాయి వల్ల కలిగే దుష్ఫలితాల పోస్టర్లను అతికించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి విక్రయించినా, సేవించినా, కల్తీ కల్లు అమ్మకాలు జరిపినా డయల్ 100, ఎస్సై చిట్యాల 8712658124, తెలంగాణ రాష్ట్ర నార్కోటిక్ బ్యూరో 871 2671111 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ సిద్ధార్థ, లాల్‌సింగ్, నవీన్, లింగన్న పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కృష్ణకాలనీ, ఏప్రిల్ 18 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై దాడిచేసి, గాయపరిచిన ఏబీవీపీ గుండాలను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. గురువారం విద్యార్థులపై దాడిని నిరసిస్తూ భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఏబీవీపీ గుండాలు హెచ్‌సీయూలో పీడబ్ల్యూడీ, దివ్యాంగ, మహిళా విద్యార్థులపై దాడిచేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తున్న విద్యార్థులు, సెక్యూరిటీపై సైతం దాడి చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం హెచ్‌సీయూలో జరగుతున్న అల్లర్లను పట్టించుకొని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమ